

ఆరోగ్య సహాయకులకు శిక్షణ

ప్రజాశక్తి-నెల్లూరు : జిల్లాలోని నూతన మగ ఆరోగ్య సహాయకులకు డిఎంహెచ్ఒ డాక్టర్ వి. సుజాత ఆధ్వర్యంలో కీటక జనిత వ్యాధుల నివారణపై కెపాసిటీ బిల్డింగ్ మరియు రిఓరియంటేషన్ శిక్షణ నిర్వహించారు. సుజాత మాట్లాడుతూ ఆరోగ్య సహాయకులు విధులను సక్రమంగా నిర్వహించాలని ఎఫ్ ఆర్ ఎస్ నమోదులో సమయం పాలన కచ్చితంగా పాటించాలని అన్ని రకాల వ్యాధుల నివారణ కార్యక్రమాల్లో పాల్గొనాలని మలేరియా ఇతర కీటక వ్యాధుల నివారణలో చురుకుగా పాల్గొనాలని తెలిపారు. డి ఎం ఓ ఇ. హుస్సేన్ నమ్మ, సహాయ మలేరియా అధికారి వి నాగార్జున రావు మాట్లాడారు. సబ్ యూనిట్ ఆఫీసర్లు ఆరోగ్య సహాయకులు డిఎంఒ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డిఎంహెచ్ఒ సుజాత

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం

జిల్లాలో 33.275 టన్నులు స్వీకరణ - రూ.60.36 కోట్లు నగదు చెల్లింపు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ధాన్యం కొనుగోలు విషయంలో అధికారులు వేగం పెంచారు. కలెక్టర్ ఒ. ఆనంద్, జెసి కార్తిక్ నిత్యం ఈ విషయమై అధికారులు, మిల్లర్లతో సమావేశాలు నిర్వహిస్తుండడంతో కొంత కదలిక వచ్చినట్లు కనిపిస్తోంది. జిల్లా వ్యాప్తిగా 300 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, అందులో సుమారు 2.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తామని ఇప్పటికే కలెక్టర్ ప్రకటించారు. తొలుత కొంత ఇబ్బందులొచ్చాయి. గోతాలు కొరత, తేమ యంత్రాలు సరిగా పనిచేయకపోవడం, కొనుగోలు కేంద్రాల వద్ద ఉండాల్సిన సిబ్బంది సరిగా ఉండకపోవడంతో తొలుత నత్తనడకన సాగింది. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలోని రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించడంతోపాటు, వెంటనే నగదు చెల్లించేలా చర్యలు చేపట్టింది. గతంలో ధాన్యం కొనుగోలు చేసినా వెంటనే నగదు రైతుల ఖాతాల్లో జమ అయ్యే పరిస్థితులు కనిపించ లేదు. కొనుగోలు కేంద్రాలు సరిగా పనిచేయకపోవడంతో రైతులు కల్లాల్లోనే మిల్లర్లు, దళారులకు అమ్ముకున్నారు. ప్రభుత్వం ప్రకటించిన పుట్టి రూ.19,720 తప్పని సరిగా రైతులకు చెల్లించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఇటీవల కలెక్టర్ ఆనంద్ మిల్లర్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి, రైతులకు ఎక్కడా ఇబ్బంది పెట్టొద్దని, ప్రభుత్వం ప్రకటించిన ధరకే ధాన్యం కొనుగోలు చేయాలని కోరారు. ఒక వేళ ఎవరైనా తప్పులు చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఇదే సమయంలో కొనుగోలు కేంద్రాల్లో వసతులు, నగదు చెల్లింపులపైనా ప్రత్యేక దృష్టిపెట్టారు. రైతులు ముందుగా కేంద్రాల్లో సమాచారం ఇవ్వాలని, అందుకు అనుగుణంగా రైతుల నుంచి కొనుగోలు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. జెసి కార్తిక్ ప్రతి రోజు అధికారులతో సమీక్షలు జరుపుతుండడంతో ధాన్యం కొనుగోలు ఊపందుకున్నాయి. ఇటీవల అమరావతిలో మంత్రి నాదెండ్ల మనోహర్‌తో జిల్లా మంత్రి నారాయణ, ఆనం రామనారాయణరెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, బీద రవిచంద్ర, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డితోపాటు కలెక్టర్ ఆనంద్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర విషయంలో ప్రత్యేక దృష్టిపెట్టారు. ప్రాధాన్యత గుర్తించిన అధికారులు, మిల్లర్లు కొంత స్పీడ్ పెంచినట్లు కనిపిస్తోంది. చెన్నయ్, ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన మిల్లర్లు అక్కడక్కడా ధాన్యం కొనుగోలు చేస్తున్నారు. ప్రభుత్వం శనివారం సాయంత్రానికి జిల్లాలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 33,275మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. శనివారం ఒక్కరోజే 4363.64 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా రూ.60.36 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశారు. ఇది ఇలానే కొనసాగితే ప్రభుత్వం ప్రకటించిన విధంగా రైతుల నుంచి 2.50 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేయడానికి అవకాశం ఉంటుంది.

ప్రజా ప్రతినిధులు, అధికారులతో చర్చిస్తోన్న మంత్రి నాదెండ్ల మనోహర్ ఇన్‌ఛార్జి మంత్రి ఫరూక్, ఆనం రామనారాయణరెడ్డి

రూ.60.36 కోట్లు చెల్లించాం:జెసి కార్తిక్

. రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ 24 గంటల నుంచి 48 గంటల్లోగా రైతుల ఖాతాలకు డబ్బులు జమ చేస్తున్నట్లు కార్తిక్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 33.275 టన్నులు కొనుగోలు చేశామని, దీని కోసం రూ.60.36 కోట్లు రైతులకు చెల్లించినట్లు జెసి తెలిపారు. రైతులెవరూ కూడా దళారుల మాటలు విని తక్కువ ధరకు అమ్ముకోవద్దని సూచించారు. దళారులకు విక్రయిస్తే ధాన్యం డబ్బులు కూడా చాలా ఆలస్యంగా వస్తాయని, ప్రభుత్వానికి విక్రయిస్తే రెండు రోజుల్లోనే డబ్బులు జమవుతున్నట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని, ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ కార్తీక్ తెలిపారు.

మీడియాతో మాట్లాడుతున్న ఎంఎల్ఎ శ్రీధర్‌రెడ్డి

బ్రిడ్జి పనులు పరిశీలన

ప్రజాశక్తి-నెల్లూరు : రూరల్ నియోజకవర్గ పరిధిలోని కనుపర్తిపాడు వద్ద రూ. 75 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఫ్లై ఓవర్ బ్రిడ్జి పనులను ఆ నియోజకవర్గ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పరిశీలించారు. శనివారం ఆయన ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. చిల్డ్రన్స్ పార్క్ జంక్షన్ వద్ద ఫ్లై ఓవర్ బ్రిడ్జి ఎంతో అవసరమని, ప్రజల సౌకర్యార్థం స్థానిక ఎంఎల్ఎగా ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారితో కలసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మించేందుకు అనుమతుల కోసం ప్రయత్నిస్తున్నామన్నారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో సమస్యను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి చిల్డ్రన్స్ పార్క్ జంక్షన్ వద్ద ఫ్లై ఓవర్ సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. కనపర్తిపాడు ప్రాంతంలో నిర్మిస్తున్న ఈ ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను ప్రతినెల క్రమం తప్పకుండా పరిశీలించి వీలైనత త్వరగా నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రజలకు అంకితం చేస్తామన్నారు. ప్రభుత్వ అధికారులు ఉన్నారు.

ప్రజలపై విద్యుత్ భారాలు తగ్గించాల్సిందే..

-సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

-విద్యుత్ భారాలు -ప్రజలపై ప్రభావం' పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి-నెల్లూరు : ప్రజలపై విద్యుత్ భారాలు తగ్గించకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ట్రూ అప్ ఛార్జీల పేరుతో ప్రజలపై విద్యుత్ భారాలు వేయడాన్ని, స్మార్టుమీటర్లు రద్దు చేయాలని కోరుతూ ముద్రించిన 'విద్యుత్ భారాలు-ప్రజలపై ప్రభావం' పుస్తకావిష్కరణ కార్యక్రమం సిపిఎం జిల్లా కార్యాలయంలో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ విద్యుత్ ఛార్జీలపై గత ప్రభుత్వం వ్యవహరించిన విధానాలనే టిడిపి ప్రభుత్వం అనుసరిస్తుందన్నారు.మన రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో చర్చలు నిర్వహించి విద్యుత్తు చార్జీల పేరుతో ప్రజలపై అదనపు భారాలు మోపకుండా నిలువరించలేకపోయిందన్నారు. ప్రీ పెయిడ్ స్మార్టు మీటర్లు ఏర్పాటు చేసి ఉదయం విద్యుత్ వినియోగానికి ఒక రకమైన చార్జీ, మధ్యాహ్నం విద్యుత్ వినియోగానికి మరో రకమైన విద్యుత్ ఛార్జీ, రాత్రి వేళల్లో విద్యుత్ వినియోగానికి మరో రకమైన చార్జీలు ఇలా రకరకాల పద్ధతుల్లో విద్యుత్ ఛార్జీలను ప్రజల నుంచి వసూళు చేసేందుకు నిర్ణయం తీసుకోవడం సరికాదన్నారు.

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రభుత్వం ఈ సమస్యలపై స్పందించి సరైన నిర్ణయం తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలందరినీ కలుపుకోని ఆందోళన చేపడుతుం దన్నారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కె. అజయ్‌కుమార్ మాట్లాడుతూ 'సెకీ' ఒప్పందంలో అక్రమాలు జరిగాయని,అమెరికా ప్రభుత్వం అదానిపై కోర్టులో కేసు వేసిన ఇది అందరికీ తెలిసిందన్నారు. ప్రతి పక్షంలో ఉన్న సమయంలో ట్రూ అప్ ఛార్జీలకు వ్యతిరేకంగా పోరాటాలు చేసిన ప్రభుత్వ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని విస్మరించిందన్నారు. సిపిఎం నాయకులు షేక్ రెహనాబేగం, రైతు సంఘం నాయకులు మూలి వెంగయ్య, ఎం.పుల్లయ్య, సిపిఎం నాయకులు గోగుల శ్రీనివాసులు, ఎం.మెహన్‌రావు, మాదాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నగర సమగ్రాభివృద్ధికి చర్యలు

ప్రజాశక్తి-నెల్లూరు : గత ప్రభుత్వం వదిలేసిన అన్ని పెండింగ్ పనులను సత్వరమే పూర్తి చేసి నెల్లూరు నగర సమగ్ర అభివద్ధికి కషి చేస్తున్నట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ చెప్పారు. శనివారం తెల్లవారుజామున నగరంలో మంత్రి సుడిగాలి పర్యటన చేశారు. 9వ డివిజన్ పరిధిలోని నవాబుపేట, నజీర్‌తోట సమీపంలోని ఎఫ్‌సిఐ కాలనీలో పలు మున్సిపల్ పార్కులు, నవాబుపేట పత్తివారి ప్రాథమిక పాఠశాల, బివిఎస్ హైస్కూల్, తడికల బజారులోని ప్రాథమిక పాఠశాల, పార్కు ఏర్పాటుకు స్థలం, రేబాలవారిధిలో శిథిలావస్థలో వున్న రేబాల చిన్నపిల్లల ఆసుపత్రి భవనాలను అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు. మంత్రి మీడియాతో మాట్లాడుతూ 2014-19 మధ్యలో టిడిపి పభుత్వ హయాంలో నగరంలోని అన్ని పార్కులను అద్భుతంగా తీర్చిదిద్దామన్నారు. ప్లే, జిమ్ ఎక్విప్‌మెంటు ఏర్పాటుచేశామని చెప్పారు. అనంతరం వచ్చిన ప్రభుత్వం పార్కులను పట్టించుకోకపోవడంతో క్రీడా సామాగ్రి, పరికరాలు పనికి రాకుండా మూలకు చేరాయని చెప్పారు.. మంత్రి వెంట మున్సిపల్ కమిషనర్ సూర్య తేజ, అడిషనల్ కమిషనర్ నందన్, కార్పొరేషన్ ఇంజనీరింగ్ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

డివిజన్లలో పర్యటిస్తున్న మంత్రి నారాయణ

డ్రైవర్లకు జీతాలు చెల్లించాలని ధర్నా

ప్రజాశక్తి-నెల్లూరు : నగరపాలక సంస్థలో డ్రైవర్లకు రెండు నెలల నుంచి జీతాలు ఇవ్వకపోవడాన్ని నిరసిస్తూ శనివారం ఉదయం 5 గంటలకు విధులు బహిష్కరించి ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) నగర కమిటీ ఆధ్వర్యంలో పాత మున్సిపల్ ఆఫీసు వద్దనున్న వెహికల్ షెడ్ వద్ద ధర్నా చేపట్టారు. ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు నగర గౌరవాధ్యక్షులు కత్తి శ్రీనివాసులు మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలో రోజుకి 300 టన్నులకు పైగా చెత్తను వాహనాల ద్వారా తరలించే డ్రైవర్లు చాలీచాలని జీతాలతో పనిచేస్తున్నారన్నారు వారికి జీతాలు చెల్లించకపోవడం దారుణమన్నారు. అడిషనల్ కమిషనర్ వై.ఓ. నందన్ విచ్చేసి నెలాఖరులోపు రెండు నెలల జీతాలు ఇస్తామని,డ్రైవర్ల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. సిఐటియు నగర ఉపాధ్యక్షులు మూలం ప్రసాద్, యూనియన్ నగర అధ్యక్ష కార్యదర్శులు ఆర్ఎం సునీల్ కుమార్, ఎం. అశోక్, డ్రైవర్స్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ఎస్. జయకుమార్, సిహెచ్ మనోజ్ కుమార్, ఇంజనీరింగ్ సెక్షన్ విభాగపు కార్యదర్శి మట్టిపాటి శ్రీనివాసులు, యూనియన్ నగర సహాయ కార్యదర్శి టి. లోకేష్, డ్రైవర్స్ కమిటీ నాయకులు టి రమేష్, ఏ.శివ ,షేక్. షఫీ, నాగేశ్వరరావు, కామేశ్వరరావు, ప్రవీణ్ ఉన్నారు.



ధర్నా చేస్తున్న డ్రైవర్లు

గ్రామాల్లో మౌలిక వసతులకు పెద్దపీట

ప్రజాశక్తి - గుడ్లూరు రూరల్ : స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో గుడ్లూరు మండలం చేవూరు గ్రామంలో చేవూరు మోచర్ల, చినలాటరపీ పంచాయతీలకు పారిశుద్ధ్య నిర్వహణ కోసం నూతన ట్రాక్టర్లు, ట్రైసైకిళ్లు పంపిణీ చేశారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమానికి. ముఖ్య అతిథిగా ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనలో గ్రామాల్లో మౌలిక వసతుల అభివద్ధికి పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. ఎంపిడిఒ వెంకటేశ్వర్లు, తహశీల్దార్ స్వర్ణ, టిడిపి మండల అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, పార్టీ నాయకులు పొట్టేల మురళి గద్దగుంట శ్రీనివాసులు, మద్దసాని శ్రీనివాసులు, పోలుగొంగు కష్ణ, మద్దసాని కష్ణ, గొల్లప్రోలు హరిప్రసాద్, షేక్ బాబు, యానాదియ్య నూతలపాటి బుల్లయ్య యర్రంశెట్టి వెంకటేశ్వర్లు ఉన్నారు.

'కెజిబివి'లో ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరణ

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు కెజిబిబి, జూనియర్ కళాశాల లో 6 వ తరగతి , ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం, ద్వితీయ సంవత్సరానికి సంబంధించి అడ్మిషన్లు జరుగుతున్నాయని ప్రిన్సిపల్ వి స్వాతి తెలిపారు . 6 వ తరగతిలో 40 సీట్లు , ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ గ్రూప్ 40 సీట్లు ,ద్వితీయ సంవత్సరం 12 సీట్లు ఖాళీగా ఉన్నయని ఆమె తెలిపారు. వివరాలకు 9666092091 నెంబర్‌కు సంప్రదించాలని ప్రిన్సిపాల్ వి. స్వాతి కోరారు.

మంచాలు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు : శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ కందుకూరు వారి ఆధ్వర్యంలో శనివారం దాతల సహకారంతో పట్టణంలోని కోవూరు రోడ్డులో ఉన్న స్వర్ణ స్వయంకషి మానసిక దివ్యాంగుల ఆశ్రమంలో ఉన్న వారికి మూడు మంచాలు బహూకరించారు. శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ రవ్వా శ్రీనివాసులు,గుర్రం అల్లూరయ్య తదితరులు పాల్గొన్నారు.

హైస్కూల్ అభివృద్ధి పనులు పరిశీలన

ప్రజాశక్తి-నెల్లూరు : నగరంలో ఎంతో ఘనచరిత్ర గల విఆర్ హైస్కూల్‌ను మోడల్ స్కూల్‌గా తీర్చిదిద్దుతామని రాష్ట్ర పురపాలక పట్టణాభివద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ చెప్పారు. శనివారం సాయంత్రం మెప్మా ఎండీ తేజ్ భరత్, జిల్లా కలెక్టర్ ఆనంద్, మున్సిపల్ కమిషనర్ సూర్యతేజ, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డితో కలిసి మంత్రి విఆర్ హైస్కూల్ ఆధునీకరణ పనులను పరిశీలించారు. మంత్రి వెంట అడిషనల్ కమిషనర్ నందన్ ఉన్నారు.

వినూత్న ఆలోచనలతో ముందుకు సాగాలి

ప్రజాశక్తి-నెల్లూరు : జాకీర్ హుస్సేన్ నగర్ లోని ఎస్.వి.ఆర్ స్కూల్లో శనివారం టెక్ స్టార్టర్స్ గాలా నిర్వహిం చారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన విక్రమ సింహపురి విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ సునీత మాట్లాడుతూ సాంకేతిక విజ్ఞానాన్ని అందించే స్థాయికి నేటి విద్యార్థులు రావాలన్నారు. గెలుపోటములతో సంబంధం లేకుండా ప్రతి పోటీ పరీక్షల్లోనూ, ఆటల్లో, సామాజిక సేవలో పాల్గొనాలని, భావిభారత పౌరులుగా క్రమశిక్షణతో మెలిగి మన దేశాన్ని ప్రపంచ పటంలో అత్యున్నత స్థానానికి తీసుకువెళ్లగలిగేది విద్యార్థులేనన్నారు. పాఠశాల కరస్పాండెంట్ అందే శ్రీనివాసులు, పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మురళీమోహన్ మాట్లాడారు. చతుర్వేద్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సీఈవో ఆర్.వి.కష్ణకుమార్ కంప్యూటర్ ఒలింపియాడ్ విజేతలకు కంప్యూటర్లు, ప్రత్యేక బహుమతులుఅందజేశారు. ప్రిన్సిపల్ రమేష్ బాబు ఉన్నారు.

పోర్టులో స్థానికులకే ఉద్యోగాలివ్వాలి : సిపిఎం

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్ : గుడ్లూరు మండలం చేవూరు గ్రామంలో భూసేకరణ సమస్యలపై శనివారం గ్రామసభ, సర్పంచి శెట్టిపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ గ్రామసభలో ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు , సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ, తహశీల్దార్ స్వర్ణ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజశేఖర్ పాల్గొన్నారు.ఈ గ్రామ సభలో, సిపిఎం ఆధ్వర్యంలో చేవూరు గ్రామస్తులు, వినతి పత్రం అందజేశారు. భూ సేకరణలో వాస్తవమైన లబ్ధిదారులను గుర్తించి వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసు కోవాలన్నారు. ఉన్నత చదువులు చదివి పోర్టు వస్తే ఉద్యోగాలు వస్తాయని ఆశగా ఎదురు చూస్తున్న స్థానిక యువతకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సిపిఎం నాయకులు కోరారు. అసైన్మెంట్ భూములకు నష్టపరిహారం తగ్గించటం సరికా దన్నారు. పట్టా భూములతో సమానంగా నష్టపరిహారం చెల్లిం చాలన్నారు. వాస్తవ లబ్ధిదారులను గుర్తించడం కోసం ఐదుగురితో కమిటీ వేయడాన్ని సిపిఎం హర్షిస్తుందన్నారు.

ప్రత్యేక ఆధార్ శిబిరం ఏర్పాటు చేయాలి

బర్త్, ఆధార్ కార్డులు లేక ఇబ్బంది పడుతున్న గిరిజనులకు, న్యాయం చేయాలని, గుడ్లూరులో ప్రత్యేక ఆధార్ సెంటర్ ఏర్పాటు చేసి ఆదుకోవాలని సబ్ కలెక్టర్ శ్రీ పూజ వినతిపత్రం అందజేశారు. సిపిఎం గుడ్లూరు ప్రాంతీయ కార్యదర్శి జి వెంకటేశ్వర్లు, స్థానిక సిపిఎం నేతలు,నూతలపాటి వెంకటేశ్వర్లు, చేవూరి రాజగోపాల్, గుడ్లూరు సిపిఎం నేత, కొట్టే వెంకయ్య, సాయి పబ్లిక్ హై స్కూల్ అధినేత బాసం వెంకటేశ్వర్లు, డానియల్, ఆలూరి రామకష్ణ, కరుణాకరన్, మధు ఉన్నారు.

ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావుకు వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

నేడు కాగడాల ప్రదర్శన : డివైఎఫ్ఐ

ప్రజాశక్తి-నెల్లూరు : భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల 94వ వర్ధంతిని పురస్కరించుకోని నగరంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నేడు కాగడాల ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు డివైఎఫ్ జిల్లా నాయకులు ప్రకటించారు. శనివారం నగరంలోని డాక్టరు రామచంద్రారెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఈ కాగడాల ప్రదర్శనకు సంబంధించిన వివరాలను మీడియాకు వివరించారు. డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.వి.రమణ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం పోరాటంలో కేవలం 23ఏళ్లకే ఉరి కంభాన్ని ముద్దాడి ప్రాణాలను తణప్రాయంగా వదిలిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతిని మార్చి 23న పురస్కరించుకుని ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు సుందరయ్య బొమ్మ నుంచి గాంధీ బొమ్మ వరకు జరుగుతున్న కాగడాల ప్రదర్శన జయప్రదం చేయాలని యువతకు పిలుపు నిచ్చారు. దేశ స్వాతంత్రం కోసం చిన్న వయస్సులో ప్రాణాలర్పించిన భగత్ సింగ్ రాజు 94వ వర్ధంతిని పురస్కరించుకొని నగర వ్యాప్తంగా సేవా, శ్రమదాన, రక్తదాన శిబిరాలు, కాగడాల ర్యాలీలు, క్రీడా పోటీలు, సాంస్కతిక కార్యక్రమాలు,మెడికల్ క్యాంపులు వంటి కార్యక్రమాలు విస్తతంగా చేపడుతున్నామన్నారు. డివైఎఫ్ఐ నగర కార్యదర్శి బి.పి.నరసింహా మాట్లాడుతూ మెగా డీఎస్సీ, గ్రుప్స్, పోలీస్ కానిస్టేబుల్, ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. గత ఏడు సంవత్సరాలుగా రాష్ట్రంలో ఖాళీ పోస్టులను భర్తీ చేయడం లేదని విమర్శించారు. కార్యక్రమంలోనగర నాయకులు తిరుపతి జగదీష్, సాయి గణేష్, శీను, నంద కిరణ్, శ్రీ హరి,జీవన్, విక్రమ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డివైఎఫ్ఐ నాయకులు

భూగర్భ జలాలు పెంచేందుకు చర్యలు : ఇంటూరి

ప్రజాశక్తి -గుడ్లూరు : సేద్యపు నీటి కుంటలతో రైతులకు బహుళ ప్రయోజనాలు ఉన్నాయని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. గుడ్లూరులోనిఅల్లూరయ్య మామిడి తోటలో ఉపాధి హామీ పథకం కింద నీటి కుంట ఏర్పాటు చేయడానికి ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడారు. సేద్యపు నీటి కుంటలు ఉపాధి హామీ పథకం ద్వారా ఏర్పాటు చేయటం వల్ల రైతులకు అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు. రాజకీయాలతో నిమిత్తం లేకుండా రైతులందరికీ తమ పొలాల్లో సేద్యపు నీటి కుంటలు ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. సేద్యపు నీటి కుంటల్లో చేప పిల్లలు సాగు చేసుకోవడానికి వీలుగా చేప పిల్లల్ని సబ్సిడీపై అందిస్తున్నట్లుతెలిపారు. గుడ్లూరు మండలంలో విస్తారంగా మెట్ట పొలాలు మామిడి తోటలు ఉన్నందున భూగర్భ జలాలని పెంచేందుకు ఐదు ఎకరాలు లోపు ఉన్న రైతులందరికీ ఉపాధి హామీ పథకం కింద సేద్యపు నీటి కుంటలు ఏర్పాటు చేసుకోవడానికి నిధులు మంజూరు చేస్తామన్నారు. రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ ఇంటూరి

ఎంపిడిఒ వెంకటేశ్వరరావు, తహశీల్దార్ జి స్వర్ణ ఎపిఒ వెంకటేశ్వర్లు వ్యవసాయ అధికారి రవికుమార్ ఫీల్డ్ అసిస్టెంట్ సన్నీ మండల టిడిపి అధ్యక్షులు జెనిగర్ల నాగరాజు నాయకులు పువ్వాడి వేణుగోపాల్ మేకపోతుల రాఘవయ్య చీమిడి హరి ఉన్నారు.

'కిమ్స్'లో అరుదైన శస్త్ర చికిత్స విజయవంతం

ప్రజాశక్తి-నెల్లూరు : నగరంలోని కిమ్స్ వైద్యశాలలో గ్యాస్ట్రో ఎంట్రాలజీ విభాగంలో అత్యంత అరుదైన క్లిష్టమైన చికిత్సను వైద్యబృందం విజయవంతంగా నిర్వహించిందని ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్, లివర్ స్పెషలిస్టు డాక్టరు బి.రాజేంద్రప్రసాద్ తెలిపారు. శనివారం కిమ్స్ వైద్యశాలలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మీడియాకు వివరాలు వెల్లడించారు. 22 ఏళ్ల కలిగిన యువకుడు ఎలుకలు మందును సేవించడంతో వైద్యచికిత్సల నిమిత్తం ఓ ప్రయివేట్ వైద్యశాలలో చేరి చికిత్సలు తీసుకుంటూ ప్రాణాపాయ స్థితిలో కిమ్స్ వైద్యశాలకు తీసుకొచ్చారన్నారు. అత్యవసర విభాగంలో ఉన్న గ్యాస్ట్రో ఎంటరాలజిస్టు డాక్టర్ బి.రాజేంద్రప్రసాద్ పరీక్షలు నిర్వహించి లివర్ పూర్తిగా దెబ్బతిన్నట్లు గుర్తించి డయాలసిస్ చేయడం ద్వారా ప్రాణాలు కాపాడగలమని బాధితుడి రక్తసంబంధీకులకు తెలియజేశారన్నారు. వారి అంగీకారంతో సకాలంలో లివర్‌కు డయాలసిస్ చేయడం వల్ల కాలేయం మార్పిడి లేకుండా ప్రాణాలను కాపాడగలిగామన్నారు. ఈ చికిత్స అత్యంత అరుదైనదని, ఎంతో క్లిష్టమైనదని ఈ తరహా చికిత్సలు చెన్నయ్ , హైదరాబాదు వంటి మహానగరాల్లో మాత్రమే ఉందన్నారు. రాష్ట్రంలో ఇటువంటి చికత్సలు ఇంత వరకు వైద్యులు చేసిన దాఖలాలు లేవన్నారు. కిమ్స్ వైద్యశాలలో అధునాతన పరికరాలతో వైద్య చికిత్సలు అందుబాటులో ఉన్నాయని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సీనియర్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్టు డాక్టరు ఎస్ జానకిరామ్, నెప్రాలజిస్ట్ ఎ.సన్నేష్‌రెడ్డి, డాక్టరు వి.జగదీష్, డాక్టరు ఉదయ్‌శంకర్ ఉన్నారు.

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కిమ్స్ వైద్యులు

రవాణా రంగాన్ని పరిరక్షించుకుందాం..

ప్రజాశక్తి-నెల్లూరు : ఈనెల 24న రవాణా రంగంలో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ఎఐఆర్‌టిడబ్ల్యూఎఫ్ చేపట్టిన చలో పార్లమెంట్ (ఢిల్లీ) కార్యక్రమానికి సంఘీభావంగా జిల్లాలోని అన్ని పట్టణ మండల కేంద్రాలలో నిరసన కార్యక్రమం చేయాలని జిల్లా ఆటో కార్మిక సంఘం జిల్లా కమిటీ పిలుపునిచ్చింది. శనివారం నగరంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆటో కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మారుబోయిన రాజ కోలగట్ల సురేష్ మాట్లాడారు. రాష్ట్రంలో భారీ పెనాల్టీలు విధిస్తూ తీసుకొచ్చిన జీవో నెంబర్ 21 తక్షణమే రద్దు చేయాలని అన్నారు. వాహన మిత్ర పథకాన్ని లైసెన్సు గలిగిన ప్రతి ఆటో కార్మికుడికి రూ.15 వేలు ఇవ్వాలన్నారు.

సివిల్ సర్వీసు పరీక్షలపై అవగాహన

ప్రజాశక్తి-కందుకూరు : ఢిల్లీ దూరదర్శన్‌లో అదనపు డైరెక్టర్ జనరల్‌గా సేవలందించిన డా. ఆర్.ఎ. పద్మనాభ రావు శనివారం ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీని సందర్శించారు. రెండో సంవత్సరం బిటెక్ విద్యార్థులకు సివిల్స్ పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత పరిపాలనా వ్యవస్థలో సాంకేతిక విద్యార్థుల పాత్రను వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. సి.హెచ్. రవికుమార్ మాట్లాడుతూ ఇంతటి అనుభవజ్ఞుడైన వ్యక్తితో విద్యార్థులు మమేకమయ్యే అవకాశం పొందడం వారి భవిష్యత్తుకు ఎంతో ఉపయోగకరం. సివిల్స్‌కు సాంకేతిక విద్యార్థులు సిద్ధమవ్వాలని పద్మనాభ రావు తెలియజేసిన సూచనలు వారికి పెద్ద ప్రేరణగా ఉంటాయి అని అన్నారు. కళాశాల కరస్పాండెంట్ రామయ్య మాట్లాడుతూ డా. పద్మనాభ రావు వంటి గొప్ప వ్యక్తిత్వంతో విద్యార్థులకు నేరుగా మాట్లాడే అవకాశం రావడం వారికి ప్రేరణ కలిగిస్తుందన్నారు. .కార్యక్రమంలో విద్యార్థులతో పాటు కళాశాల ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ హెడ్ డాక్టర్ మీరా షరీఫ్, అత్తంటి మధు పాల్గొన్నారు.

అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

ఉపాధి అవకాశాలపై అవగాహన

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం దూరదర్శన్ లో అడిషనల్ డైరెక్టర్ జనరల్ గా పనిచేసే రిటైర్ అయిన డాక్టర్ రేవూరి అనంత పద్మనాభ రావు ఉపాధి అవకాశాలను ఎలా అందిపుచ్చుకోవాలని వివరించారు. వారు ఏ గ్రంథాలు అధ్యయనం చేయాలి, కేంద్ర , రాష్ట్ర సివిల్ సర్వీసెస్ ని ఏ విధంగా రాయాలని అవగాహన కల్పించారు. గతంలో ఇదే కళాశాలలో 8 ఏళ్లఅధ్యాపకులుగా పనిచేసిన ఆయన ఈ కళాశాలకు వచ్చి కళాశాల అధ్యాపకులకు, విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. వారి కుమారుడు , ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నిపుణుడు ఆర్ జనార్ధన్ , ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగంపై అవగాహన కల్పించారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రవికుమార్ మాట్లాడారు. అతిథులను సన్మానించారు. రేవూరి అనంత పద్మనాభరావు వారు రచించిన గ్రంథాలని కళాశాల గ్రంథాలయానికి బహూకరించారు. కళాశాల పూర్వ విద్యార్థుల కార్యదర్శి జేసుదాసు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏడుకొండల నరేంద్ర, అధ్యాపకులు డాక్టర్ కే సుజాత, డాక్టర్ ఎన్వి శ్రీహరి పాల్గొన్నారు.

ముగ్గురు యువకులు దుర్మరణం

మనుబోలు వద్ద ప్రమాదం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు దుర్మరణం చెందారు. ఈసంఘటన నెల్లూరు జిల్లా మనుబోలు మండలం, గొట్లపాళెం వద్ద శనివారం చోటుచేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు.. తిరుపతి జిల్లా, సైదాపురం మండలం, ఊటుకూరు గ్రామానికి చెందిన నోసిన వరుణ్ తేజ్ (18) అర్తనపల్లి నందకుమార్ (18) మరో స్నేహితుడుతో కలిసి మోటర్ బైక్‌పై నెల్లూరు నుంచి కసుమూరు, వడ్లపూడి మీదుగా గొట్లపాళెం వైపు వస్తున్నారు. పొదలకూరు నుంచి వడ్లపూడి వెళుతోన్న ఆటోను మోటర్ బైక్ ఎదురుగా వేగంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో వరణ్‌తేజ్, నందకుమార్ అక్కడక్కడే దుర్మరణం చెందారు. ఆటో డ్రైవర్ సురేంద్ర (40) పొదలకూరు ఆస్పత్రిలో చిక్సి పొందుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న డిఎస్‌పి శ్రీనివాసరావు సంఘటనా స్థలంకు చేరుకున్నారు. ఎస్ఐ శివరాజేష్, కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఈ సంఘటనలో ముగ్గురు యువకులు చనిపోవడంతో అక్కడ విషాదచాయలు నెలకొన్నాయి. అతివేగమే ప్రమాదానికి కారణంగా తెలిసింది. హెల్మేట్ లేకపోవడం, వేగంతో ఇంత పెద్ద ప్రమాదం జరిగినట్లు సమాచారం.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని నెల్లూరుపాలెం సెంటర్‌లో మంచినీటి చలివేంద్రాన్ని కంచి పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం మంచినీటి చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ గంగాప్రసాద్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంచి పరమేశ్వర రెడ్డి ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలు ఆత్మకూరు ప్రాంతానికి ఒక గొప్ప వరం అని కొనియాడారు. ఆయన భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు ఇలాగే నిర్వహించాలని మనస్ఫూర్తిగా ఆత్మకూరు ప్రజల తరపున ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేశారు. కంచి పరమేశ్వర రెడ్డి మాట్లాడుతూ వేసవి కాలంలో ఆత్మకూరు ప్రజలకు ఉచిత మంచినీరు ఏర్పాటు కార్యక్రమానికి విచ్చేసిన కమిషనర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ఎండలు ఇంత పెద్దఎత్తున రావడానికి ప్రధాన కారణం చెట్లు లేకపోవడం ఆత్మకూరు ప్రాంతాన్ని మొత్తం సస్యశ్యామలంగా ఉంచడానికి తానెప్పుడూ ఆత్మకూరు అభివృద్ధికి సహకరిస్తానని తెలియజేశారు. ఆత్మకూరు అభివద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని సభాముఖంగా తెలియజేశారు. ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఈనాడు ఆత్మకూరు మున్సిపాలిటీ నెల్లూరుపాలెం సెంటర్లో మన కంచి పరమేశ్వర రెడ్డి దాతృత్వంతో ఈ వేసవికాలంలో ప్రజల అవసరాల నిమిత్తం ఎండతాపం నుంచి ఉపశమనం కలిగించేందుకు ఏర్పాటు చేసిన మంచినీటి కార్యక్రమం వారి ఉదార హృదయానికి నిదర్శనమన్నారు. తెలుగు భారతి సేవా సమితి సభ్యులు వెలిశెట్టి నారాయణ రావు మాట్లాడుతూ వారు చేసే సేవా కార్యక్రమాల గురించి చక్కని కవిత రూపంలో వర్ణించారు. కార్యక్రమంలో తెలుగు భారతి సేవా సమితి సభ్యులు, ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్ మాదాల శ్రీనివాసులు, ఆత్మకూరు ప్రజానీకం, పత్రికా విలేకరులు మరియు ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

బెట్టింగ్‌లకు పాల్పడితే చర్యలు

ప్రజాశక్తి-సంగం : ఐపిఎల్ క్రికెట్ మ్యాచ్లలో ఎవరైనా బెట్టింగ్ పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ రాజేష్ హెచ్చరించారు. బెట్టింగ్‌లపై గ్రామాలలో ప్రత్యేక నిఘా ఉంచామని స్పష్టం చేశారు. యువకులు బెట్టింగ్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా క్రికెట్ బెట్టింగ్లకు పాల్పడితే కేసును నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తల్లిదండ్రులు ఐపిఎల్ సమయంలో తమ పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలియజేశారు. ప్రతిఒక్కరూ తన ఫోన్లల్లో శక్తి యాప్ ఇన్‌స్టాల్ చేసుకోవాలని సూచించారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : శనివారం నుంచి ప్రారంభమయ్యే ఐపిఎల్ క్రికెట్ మ్యాచ్‌ల బెట్టింగ్లపై ఎస్‌పి కృష్ణకాంత్, ఆత్మకూరు డిఎస్‌పి వేణుగోపాల్ ఆదేశాలతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ సైదులు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో, పలు ప్రాంతాల్లో సంచరిస్తూ బెట్టింగ్ వ్యవహారాలను, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం అసాంఘిక కార్యక్రమాలను పాల్పడితే, కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామన్నారు.

నామమాత్రంగా సామాజిక తనిఖీలు

ప్రజాశక్తి-విడవలూరు : మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి సామాజిక తనిఖీ ప్రజావేదిక శనివారం ఎంపిడిఒ కార్యాలయం ముందు సంబంధిత అధికారులు ఆధ్వర్యంలో నిర్వహించగా నామమాత్రంగా కొనసాగిందని పలువురు తెలియజేశారు. గ్రామపంచాయతీలలో జాబ్‌కార్డు మాస్టర్ విషయాలలో అవకతవకలు జరిగాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని పంచాయతీలలో వంద రోజులు పని దినాలు కల్పించకుండా ఫీల్డ్ అసిస్టెంట్లు చేతివాటాలు ప్రదర్శిస్తున్నారని గ్రామస్తులు మండిపడ్డారు. రైతులకు పంట కాలువలు సైతం తీయించడంలో సిబ్బంది పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు మాత్రం సమస్యలను పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చెందారు. ఉన్నత అధికారులు స్పందించి ఇకనైనా కూలీలు చేసుకుని వారికి జాబ్ కార్డులు కల్పించి వంద రోజులు పని దినాలు కల్పించాలని కోరుకుంటున్నామన్నారు.

జాతీయ క్షయ నివారణ దినోత్సవం

ప్రజాశక్తి-కలిగిరి : మండలంలోని జాతీయ క్షయ నియంత్రణ దినోత్సవంలో భాగంగా జిల్లా క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ షేక్ ఖాదర్ వలీ సూచనల మేరకు కలిగిరి పిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ బిజ్జం గీతారెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ, క్షయ వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రెండు వారాలకు మించి దగ్గు ఉన్న ప్రతిఒక్కరూ, దీర్ఘ కాలిక వ్యాధులు ఉన్నవారు, గర్భిణులు గళ్ళ పరీక్షలు చేయించుకోవాలని తెలియజేశారు. ప్రతిఒక్కరూ క్షయ వ్యాధి నియంత్రణలో భాగం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కలిగిరి సిహెచ్ఒ ఎస్.ఎస్. లక్ష్మి, విజయవాడ టిబి యూనిట్ ల్యాబ్ సూపర్‌వైజర్ శివ, ట్రీట్మెంట్ సూపర్‌వైజర్ షఫీర్, కలిగిరి పిహెచ్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ జల దినోత్సవం

ప్రజాశక్తి-కలిగిరి: మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అయ్యపురెడ్డిపాలెంలో ఘనంగా ప్రపంచ జలదినోత్సవం – మార్చి 22 "సేవ్ వాటర్ – సేవ్ లైఫ్" అనే నినాదంతో శనివారం కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులకు ప్రకృతి వనరు "నీరు" ఉపయోగాలు, నీరును ఏవిధంగా పొదుపుగా వాడుకోవాలి.. నీటిని ఏ విధంగా సంరక్షణ చేసుకోవాలి.. నీరు లేకపోతే కలిగే ఇబ్బందులు, భవిష్యత్ తరాలకు నీరును అందించేందుకు మనం చేయవలసిన కృత్యాలు, వృథా అయిన నీటిని ఏవిధంగా మొక్కలు పెంచుకోవడం కోసం ఉపయోగించుకోవాలి.. తదితర విషయాలు గురించి అవగాహన కలిపించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కందుల వెంకటేశ్వర్లు, సహోపాధ్యాయులు గాదిరెడ్డి మురళీకృష్ణ, అంగన్‌వాడీ టీచర్ సుంకర మాధవి, పాఠశాల ఆయాలు వెల్లు సుజాత, యశోద పావని, పాఠశాల సి.సి.హెచ్. గూడా అధికులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రంలో పరిశీలన

ప్రజాశక్తి-సంగం : సౌత్‌రెడ్డిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల ప్రత్యేక అధికారి రమేష్ నాయక్, తహశీల్దార్ సోమ్లా నాయక్ శనివారం పరిశీలించారు. రైతులతో సమావేశం నిర్వహించి వారి సూచనలను తెలుసుకున్నారు. అనంతరం తేమశాతం చూపించే యంత్రాన్ని పరిశీలించారు. రైతులకు ధాన్యం కొనుగోలులో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా అన్ని చర్యలు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో అగ్రికల్చర్ అధికారి శ్రీహరి, సిఇఒ. దస్తగిరి, సిబ్బంది పాల్గొన్నారు.

బైక్‌ను ఢీకొన్న కారు

- ఒకరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-వరికుంటపాడు : వేగంగా వెళుతున్న కారు ముందుగా వెళుతున్న బైకును ఢీ కొట్టిన సంఘటన శనివారం మండల కేంద్రమైన వరికుంటపాడు బస్టాండ్ సమీపంలో చోటుచేసుకుంది. బైక్‌పై ఉన్న ఇరువురిలో కృపారావు (35) మృతి చెందగా, నాగయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. వారిని 108 సహాయంతో చికిత్స నిమిత్తం ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం ఆత్మకూరు వైద్యశాలకు తరలించగా అక్కడ కృపారావు మృతి చెందారు. వారు పలనాడు జిల్లా భీమవరం చెందిన వారు పొగాకు పనుల నిమిత్తం ఒంగోలుకు వచ్చారు. ఒంగోలు నుండి మర్రిపాడు మండలం పొంగూరు గ్రామంలో తన బంధువుల ఇంటికి వెళ్తుండగా ప్రయాణంలో ఈ ఘటన చోటుచేసుకుంది. సంఘటన స్థలానికి ఎస్ఐ ఎ.రఘునాథ్ చేరుకుని ఆరా తీశారు. కారు డ్రైవరు అదుపులోకి తీసుకొని విచారించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం

ప్రజాశక్తి-బిట్రగుంట : కావలి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దేవకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పాదల కోటి కళ్యాణ్ నేతృత్వంలో నూతన మండల నాయకులను, కార్యకర్తలను నియమించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు దేవకుమార్ రెడ్డి మాట్లాడుతూ పేదవాడికి కోసం పనిచేసేది ప్రభుత్వం ఏదైనా ఉంది అంటే అది ఒక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని, కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తున్నదని. సామాన్య మానవుడి గురించి ఆలోచించే పరిస్థితి లేదని తిరిగి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం వస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా పోలవరపు కళ్యాణ్ మాట్లాడుతూ కావలి అర్బన్ నాడు కాంగ్రెస్ గడ్డ అని కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే విస్తరించిన విధంగా ప్రజల హృదయాల్లో స్థానం కలిగి ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి త్రయోదశ వార్షికోత్సవం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీవారి త్రయోదశ వార్షికోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, ఆలయ ఈఓ పసల లక్ష్మి సుబ్బారావు శనివారం ప్రకటనలో తెలిపారు. ఉదయం 6 గంటలకు సుప్రభాతసేవతో కార్యక్రమం ప్రారంభమవుతాయని, అర్చన తోమాల సేవ, కొలువు, పంచామృత అభిషేకం, నిత్యపూజ ప్రవచనం, నివేదన, బలిహరణ, హారతి, శ్రీవారి సర్వదర్శనం, సాయంకాలం అర్చన కార్యక్రమాలు జరుగుతాయన్నారు. సాయంత్రం 6 గంటలకు శ్రీ వెంకటేశ్వరస్వామి వారి పల్లకి గజ వాహనంపై ఊరేగింపు ఉంటుందని, కార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

డిఆర్ ఛానల్ పరిశీలన

ప్రజాశక్తి-దగదర్తి

దగదర్తి – రాచర్లపాడు డిఆర్ ఛానల్‌ను శనివారం సిపిఎం నాయకులు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పులిగొండ్ల శ్రీరాములు, రైతు సంఘం జిల్లా నాయకులు చంద్ర రాజగోపాల్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దగదర్తి – రాచర్లపాడు కాల్వ కింద సుమారు 3వేల ఎకరాలు సాగు చేస్తున్నారని వారు తెలిపారు. ఈ కాలువకు 2018లో కాలువ మరమ్మతుల కోసం టెండర్లను పిలిచారన్నారు. అయితే కాలువ పనులు సరిగా చేయక పోవడంతో 2019 నుంచి 2020 మధ్యలో రీ టెండర్లు పిలిచారన్నారు. ఈ క్రమంలో దగదర్తి – రాచర్లపాడు కాలువపై ఉన్న బ్రిడ్జిని కూల్చి వేయడంతో సోమశిల జలాశయంలో నీరు ఉన్నా.. రెండో పంట చేసుకునేందుకు వీలులేకపోవడంతో రైతులు

కాలువను పరిశీలిస్తున్న నాయకులు

ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు. ఒకవేళ బిజీ మరమ్మతులు చేపట్టాలంటే ముందుగా రైతులతో నీటి సంఘం అధ్యక్షులతో సమావేశం ఏర్పాటు చేసుకొని చర్చలు జరిపిన అనంతరం పనులు ప్రారంభించి ఉంటే బాగుండేదని వారు తెలిపారు. అది లేకుండా వారికి ఇష్టం వచ్చినట్టు బ్రిడ్జిని కూల్చడం దారుణమన్నారు. మొదటి పంట ఎక్కువ దిగుబడి రాక రైతులు ఇబ్బంది పడ్డారని వారు తెలిపారు. ఎకరాకు రెండు లేదా రెండున్నర పుట్టి పడడంతో రైతులు నష్టపోయారన్నారు. దానికి తోడు ప్రభుత్వం ధాన్యానికి మద్దతు ధర రూ.19720 ప్రకటించగా దళారులకు రైతులు పుట్టి రూ.16వేల చొప్పున అమ్ముకున్నారని తెలిపారు. దానివల్ల పంటకు పెట్టిన ఖర్చు కూడా రాలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బ్రిడ్జికి రెండు వైపులా మట్టితో కట్టలు పోసి రైతులకు నీరు అందించాలని వారు కోరారు. ఆ విధంగా చేయకుండా ఉంటే రైతుల తరుపున ధర్నా చేస్తామని హెచ్చరించారు. దానిపై కలెక్టర్‌కి సోమవారం ఫిర్యాదు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం మండల బాధ్యతలు గోపసాని రమేష్, జక్కా వెంకయ్య, కేంద్రం బాధ్యతలు ఒంటరి సుధాకర్, మంద మహేష్, నారాయణపురం శాఖ నాయకులు చల్ల మాల్యాద్రి, రైతులు పాల్గొన్నారు.

రైతులకు టిడిపి అండ..

ప్రజాశక్తి-విడవలూరు

తెలుగుదేశం ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. విడవలూరు మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘ ఆధ్వర్యంలో శనివారం ధాన్య సేకరణ కేంద్రాన్ని ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ధాన్యం అమ్ముకోవడంలో రైతులు ఎదుర్కుంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రకటించిన కనీస గిట్టుబాటు ధరగా రూ.19720 అందుతున్నాయా.. లేదా.. అని వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. పెద్ద రైతుల నుంచి ధాన్య సేకరణకు మొగ్గు చూపుతున్న అధికారులు చిన్న, సన్నకారు రైతులను పట్టించుకోవడం లేదన్న రైతుల ఆవేదనపై స్పందించారు. ధాన్యం సేకరణలో రైతులపై ఎటువంటి వివక్ష చూపొద్దని అధికారులను ఆదేశించారు. ధాన్యం మిల్లులకు తరలించేందుకు లారీల కొరత గురించి రైతులు ఎంఎల్ఎ ప్రశాంతి రెడ్డి దృష్టికి తేవడంతో వెంటనే జాయింట్ కలెక్టర్‌తో ఫోన్లో మాట్లాడారు. ఇప్పటికే 32 మిల్లర్లతో ధాన్య

రికార్డులు పరిశీలిస్తున్న ఎంఎల్ఎ ప్రశాంతిరెడ్డి

సేకరణకు సంబంధించి ఒప్పందం కుదిరి ఉందని అవసరమైతే ప్రకాశం, బాపట్ల పరిధిలోని మిల్లర్లను ధాన్య సేకరణ చేసేలా అధికారులు సమాయత్తం చేస్తున్నారన్నారు. రైతులకు న్యాయం చేసే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్‌తో చర్చించిన విషయాన్ని రైతులకు వివరించారు. గిట్టుబాటు ధరపై సంతృప్తి వ్యక్తం చేసిన ఆమె ఎక్కడైనా అధికారులు సహకరించకపోతే తన దృష్టికి తేవాలన్నారు. పెన్నాడెల్టా ఛైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, టిడిపి నాయకులు చెముకుల కృష్ణ చైతన్య, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, పాశం శ్రీహరి రెడ్డి, అడపాల శ్రీధర్ రెడ్డి, మాతూరు శ్రీనివాసులు రెడ్డి, పురంధర్ రెడ్డి పాల్గొన్నారు.

ఎంఎల్ఎకు రైతుల మొర..

ప్రజాశక్తి-విడవలూరు : నాటి చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో 2018లో తమకిచ్చిన భూములకు సాగునీటి వసతి కల్పించాలని ఊటుకూరు, కంచెరపాలెం ఎస్‌సి రైతులు ఎంఎల్ఎ ప్రశాంతి రెడ్డితో మొర పెట్టుకున్నారు. (ల్యాండ్ పర్చస్ స్కీమ్) ఎల్‌పిఎస్ ద్వారా భూములు పొందిన 91 మంది లబ్ధిదారులు నెల్లూరులోని ఆమె నివాసానికి చేరుకొని కంప చెట్లతో అడవిని తలపిస్తున్న తమ భూమిలో జంగిల్ క్లియరెన్స్‌తో పాటు బోర్ల ద్వారా సాగునీటి వసతి కల్పించాలని ఆదుకోవాలని మనవి చేశారు. కనీస వసతులు కల్పిస్తే సాగు చేసుకుంటామని ఎన్ని సార్లు విన్నవించుకున్నా గత ప్రభుత్వ హయాంలో అధికారులు పట్టించుకోక పోవడంతో నిరుపయోగంగా వదిలేశామన్నారు. భూమి తాలూకు బకాయిలకు సంబంధించి 91 లబ్ధిదారులకు ఎస్‌సి కార్పొరేషన్ నోటీసులు ఇస్తున్నా బకాయిలు చెల్లించలేని నిస్సహాయ స్థితిలో ఉన్నామన్నారు. సాగు చేసుకునేందుకు వీలుగా మౌలిక సదుపాయాలు కల్పిస్తే ఆ భూమిని సాగు చేసుకుంటూ ఎస్‌సి కార్పొరేషన్ రుణాలు చెల్లించేస్తామన్నారు. ఎస్‌సి రైతుల సమస్యలు విని వెంటనే స్పందించిన ఎంఎల్ఎ ప్రశాంతి రెడ్డి బీడు పడ్డ ఊటుకూరు, కంచరపాళెం ఎస్‌సి రైతుల భూములకు హద్దులు చూపించాలని ఆదేశించారు. అలాగే విపిఆర్ ఫౌండేషన్ ద్వారా జంగిల్ క్లియరెన్స్ చేయిస్తామని హామీనిచ్చారు. ఏప్రిల్ మొదటి వారంలోపు జంగిల్ క్లియరెన్స్ చేసి ఊటుకూరు, కంచెరపాలెం భూ లబ్ధిదారులకు హద్దులు చూపించాలని తహశీల్దార్ చంద్రశేఖర్‌ను ఆదేశించారు. యేళ్ళ తరబడి అపరిష్కృతంగా ఉన్న తమ సాగు భూమి సమస్యకు సానుకూల పరిష్కారం చూపి ఆదుకున్న ఎంఎల్ఎ ప్రశాంతి రెడ్డికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు.

రక్తహీనతను అధిగమించాలి

ప్రజాశక్తి-బిట్రగుంట : డాక్టర్ రామ్‌సెంటర్ విశ్వోదయ ఆధ్వర్యంలో కావలి పాతవూరులోని మూడు అంగన్‌వాడీ కేంద్రాలలో రక్తహీనతపై గర్భిణులకు, బాలింతలకు అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గర్భిణులకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టిక ఆహారాన్ని అందిస్తుందని గర్భిణులు పౌష్టిక తీసుకోవడం వల్ల శిశువు ఆరోగ్యంగా జన్మించాలని, గర్భిణులు ప్రతిరోజు క్రమం తప్పకుండా కోడిగుడ్డు ఆధ్వర్యంలో వ్యాయామం చేయడం వల్ల మంచి ఆరోగ్యంవంతమైన పిల్లలకు పుడతారని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ రామ్‌సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహర రెడ్డి, డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, సామాజిక కార్యకర్త యం.మాలకొండారెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు రమణమ్మ, జ్యోతి, సర్తాజ్, గర్భిణులు, బాలింతలు, మహిళలు పాల్గొన్నారు.

పోలీసులకు సమాచారం ఇవ్వాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : మండలంలోని గ్రామాల, పట్టణ ప్రజలు ఇతరతర కార్యక్రమాలతో ప్రయాణం చేసే వారు పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన శనివారం సిఐ వెంకట్రావు ఆదేశాలతో పట్టణంలో వేసవి సెలవులు వివాహ వేడుకలకు తదితర ఇతర కార్యక్రమాలతో ప్రయాణం చేసేవారు పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని పురవీధుల్లో ఆటో ప్రచారం చేపట్టారు. ఈ

మాట్లాడుతున్న ఎస్ఐ ఇంద్రసేనారెడ్డి

సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలం వచ్చినందున జరుగుతున్న దొంగతనాలను దృష్టిలో ఉంచుకొని ముందస్తుగా మండలంలో ఈ ప్రచారం చేపడుతున్నామన్నారు. పోలీసుల విజ్ఞప్తి మేరకు ఎవరైనా వేసవిలో సొంత గ్రామాలకు వివాది శుభకార్యాలకు వెళ్లేవారు తాళాలు వేసిన తర్వాత పోలీసులకు తెలిపితే ఎల్‌హెచ్‌ఎస్ కెమెరాలు అమర్చబడుతయాన్నారు. ముఖ్యంగా ఇళ్లల్లో విలువైన వస్తువులను డబ్బులు లేకుండా చూసుకోనీ పక్క ఇండ్లవారికి చూస్తుండమని తెలిపాలన్నారు. ప్రతిఒక్కరూ గ్రామాలలో పట్టణంలో దొంగతనాలు జరగకుండా అప్రమత్తమై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

దోమలను నివారించాలి : సిపిఎం

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

గ్రామాల్లో పారిశుధ్యం నిర్వహణ సరిగా లేనందు వల్ల దోమలు విపరీతంగా పెరిగి పోయాయని వాటిని నివారించాలని సిపిఎం మండల నాయకులు చల్లకొలుసు మల్లికార్జున అన్నారు. సిపిఎం పార్టీ 6వ రోజు ప్రజా చైతన్య యాత్రలో భాగంగా శనివారం రేబాల, నాగమాంబపురం అరుంధతీయవాడలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాగునీటి కొళాయిల వద్ద మురికి పేరుకు పోయిందని, డ్రైయినేజీ కాలవల్లో కొద్ది నెలలుగా పూడిక దిగిపోవడంతో దుర్గంధం వెదజల్లుతుందని దానివల్ల గ్రామాల్లో డెంగీ, చికున్‌గున్యా వంటి ప్రాణాంతక వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, వెంటనే పారిశుధ్యం మెరుగుపరచాలని వారు కోరారు. రెండు సంవత్సరాలుగా పింఛన్లకు కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని పది నెలలు కావస్తున్నా.. ఇప్పటివరకు వద్ధులకు వికలాంగులకు పింఛన్ల వితంతువులకు మంజూరు చేయకపోవడంతో వారంతా ఎదురుచూస్తున్నారని తెలిపారు. అర్హులైన అందరికీ ఇల్లు,ఇళ్ల స్థలాలు ఇస్తామని ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ నేటి కూడా పట్టించుకోకపోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే

మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని ప్రకటించి ఆరు నెలలకే రూ.14 వేల కోట్లు ప్రజలపై భారాలు వేసిందని, ప్రభుత్వ వెంటనే పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన సూపర్‌సిక్స్ పథకాలను అమలు చేయాలన్నారు. రేబాలశాఖ కార్యదర్శి విస్సా మునిస్వామి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం పని దినాలు పెంచాలన్నారు. కనీసం రోజుకి రూ.400 కూలి ఇవ్వాలని ఆయన కోరారు. జాబు కార్డులను వెంటనే మంజూరు చేయాలన్నారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి వారికి రుణ సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు చిరమణ జానకిరామయ్య, ఇందూరుపల్లి రమణయ్య, ఇందూరుపల్లి రామయ్య, చిరమన అనిల్, తదితరులు పాల్గొన్నారు.

ధర్నా జయప్రదానికి సిపిఎం పిలుపు

ప్రజాశక్తి-అనంతసాగరం : ప్రజా చైతన్య యాత్ర కార్యక్రమంలో భాగంగా సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యం మండలంలోని అన్ని గిరిజన కాలనీలకు వెళ్లి వారి సమస్యలు గుర్తించారు. వారి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 24వ తేదీ సోమవారం ఉదయం 10గంటలకు అనంతసాగరం కొత్తబస్టాండ్ సెంటర్ నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శన అనంతరం ధర్నా నిర్వహించడం జరుగుతుందని, ఈ ధర్నా కార్యక్రమంలో మండలంలోని గిరిజనులు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి అన్వర్‌బాషా తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శవర్గ సభ్యులు మంగళ పుల్లయ్య, మండల కమిటీ సభ్యులు, నాయకులు పాల్గొంటారని తెలిపారు.

అంతర్జాతీయ మంచినీటి దినోత్సవం

ప్రజాశక్తి-ఉదయగిరి

ఫడ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా అంతర్జాతీయ మంచినీటి దినోత్సవాన్ని స్త్రీ శక్తి భవనంలో ఎపిఎం ఖాజా రహమతుల్లా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఫడ్స్ డైరెక్టర్ పి.వి.రమణయ్య మాట్లాడుతూ 1993 సంవత్సరం మార్చి 22వ తేదీ యుఎన్ జనరల్ అసెంబ్లీ చేసిన ఒక తీర్మానం ప్రకారం అంతర్జాతీయంగా నీటి దినోత్సవం జరుపడానికి, ప్రజలను చైతన్య వంతులుగా చేయడానికి ప్రపంచ దేశాలు దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. అనంతరం ఎపిఎం ఖాజా రహమతుల్లా మాట్లాడుతూ బాటిల్ వాటర్ నీరు ప్రమాదకరమని దానిలో తీపి కోసం యూరియా వాడతారని,

దాని వల్ల ప్రతి ఒక్కరికీ మోకాలు నొప్పి వస్తుందని ప్రతి మనిషి రోజుకి ఐదు నుంచి ఏడు లీటర్లు నీళ్లు తాగాలని అప్పుడే ఆరోగ్యంగా ఉంటారని, చెక్ డ్యాములు, ఇంకుడు గుంతలు కట్టడం ద్వారా మీరు నిలువ చేయవచ్చని భవిష్యత్తు తరాలకు నీళ్లు కావాలంటే ఇప్పుడిప్పుడే పొదుపు చేయాలని కోరారు. అనంతరం ఫాంప్లెట్లు విడుదల చేశామన్నారు. కార్యక్రమంలో పొదుపు, అంగన్వాడీ కార్యకర్తలు, పాల్గొన్నారు.

ప్రమాణాలు పాటించని మద్యం దుకాణదారులు

- సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు విమర్శ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు పట్టణంలోని మద్యం దుకాణాలు ఆలయం పరిసర ప్రాంతాల్లో, దర్గాకు చెందిన షాపింగ్ కాంప్లెక్సలలో, ఆసుపత్రికి కూతవేటు దూరంలో, జనావాసల మధ్య, ఆర్‌టిసి బస్టాండ్‌కు ఆనుకోని ఉన్న ప్రదేశాలలో విక్రయాలు చేస్తున్నారని, ప్రమాణాలు పాటించడం లేదని సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్‌రాజు అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. రంజాన్ మాస ఉపవాస దీక్షలు, ఆధ్యాత్మిక సౌరబాలు వెళ్లి విరియాల్సిన ప్రాంతంలో మద్యం దుకాణాలు తాండవం చేస్తున్నాయని, మద్యం దుకాణదారులు తాత్కాలిక లైసెన్స్ మీద వ్యాపార లావాదేవీలు చేస్తున్నారన్నారు. చుట్టుపక్కల ప్రజలు ఎన్నిసార్లు పిర్యాదు చేసినా ఎక్సైజ్ శాఖ వారిలో స్పందన కరువైందని, ప్రజలు గత కొద్ది రోజులుగా ఈ దుకాణాల విషయంలో రాజీ పడుతున్నారన్నారు. అధికారులు స్పందించి ప్రమాణాలు పాటించని మద్యం దుకాణాల మీద తగిన చర్యలు తీసుకొని ఆధ్యాత్మిక విశ్వాసాలకు విఘాతం కలిగించకూడదని కోరుతున్నామన్నారు.

పొగాకు బేళ్లు కొనుగోలు

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని డిసిపల్లి పొగాకు వేలం కేంద్రానికి పొంగూరు క్లస్టర్‌కు చెందిన రైతులు 363పొగాకు బేళ్ళను వేలం కేంద్రానికి తీసుకురాగా 346బేళ్ళను పలు కంపెనీ ప్రతినిధులు కొనుగోలు చేశారని వేలం నిర్వహణఅధికారి రాజశేఖర్ తెలిపారు. వివిధ కారణాలతో 11పొగాకు బేళ్లను వేలానికి తిరస్కరించారన్నారు. వాటిలో ఎన్ బి 09, ఎన్ ఎస్ 01, సిఆర్ 01కాగా అధిక బరువుతో ఉన్న 06బేళ్ళను తిరస్కరించారని తెలిపారు. కిలో పొగాకు గరిష్ట ధర రూ.280, కనిష్ఠ ధర రూ.265, సగటు ధర రూ.278.21నమోదైందని, వేలంలో ఏడుగురు కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారన్నారు.

'కెజిబివి'లో ప్రవేశాలకు దరఖాస్తులు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండలంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో 6వ తరగతి, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ప్రవేశాలకు, అలాగే 7, 8, 9 తరగతులలో మిగిలిన ఖాళీ సీట్లను భర్తీ చేస్తున్నామని, ఆన్లైన్లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ బి శ్రీ లక్ష్మమ్మ పత్రికా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మార్చి 22వ తేదీ నుండి ఏప్రిల్ 11వ తేదీ వరకు http://apkgbv.apcfss.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అనాథ, బడి బయట పిల్లలు, బడి మానేసిన వారు, ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ, దారిద్ర్య రేఖకు దిగువన జీవిస్తున్న బాలికలు ప్రవేశాలకు, అర్హులు అని తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి, విద్యార్థిని ఆధార్ కార్డు, ఫొటో, తల్లిదండ్రుల ఆధార్ కార్డ్, ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రములు, బడి మానేసిన బడి వయస్సు పిల్లలు, అనాథ పిల్లలు, తల్లిదండ్రులను కోల్పోయిన ఆడపిల్లలు, సంబంధిత ధ్రువీకరణ పత్రాలను జతపరచాలన్నారు. ఎంపికైన విద్యార్థినులకు ఫోన్ మెసేజ్ ద్వారా సమాచారం పంపబడుతుంది కాబట్టి ఫోన్ నెంబర్ ని దరఖాస్తు ఫారంలో పొందుపరచాలన్నారు.

'ఆర్‌ఎస్‌ఆర్'లో టెక్నోఫెల్స్ -25

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం కడనూతల గ్రామంలో ఉన్న రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం టెక్నోఫెల్స్ 2025 పేరుతో జాతీయస్థాయిలో సాంకేతిక విద్యపై ఒకరోజు సింపోసియం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి తెలిపారు. ఈ సింపోసిమ్‌కి జాతీయస్థాయిలో దాదాపు 1000 పేపర్ల వరకు రాగా వాటిలో మెరిట్ పేపర్లను 200 వరకు బ్రాంచ్ వారీగా సెలెక్ట్ చేసి వారిని ఆహ్వానించినట్లు తెలిపారు. అలాగే బ్రాంచ్‌ల వారీగా అత్యంత ప్రతిభ కనపర్చిన వారిని న్యాయ నిర్ణీతలు సెలెక్ట్ చేసిన వాళ్లకు నగదు బహుమతితో పాటు ప్రశంసాపత్రాలను అందజేసినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం వల్ల సాంకేతిక విద్యలో విద్యార్థులు దాగివున్న సృజనాత్మకత చురుకుదనం వంటి ప్రతిభ వెలుకు తీయుటకు తోడ్పడుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎఒఆర్‌వి రమణారెడ్డి, టెక్నోఫెల్స్ కన్వీనర్ డాక్టర్ దిలీప్ కుమార్, అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డ్‌కు నిప్పు..

- ఇబ్బందిపడ్డ విద్యార్థులు

ప్రజాశక్తి-కోవూరు

మంటలార్పుతున్న ఫైర్ సిబ్బంది

కోవూరు పచ్చిపాల రామనాథమ్మ బాలికోన్నత పాఠశాల వెనుక భాగంలో ఉన్న పంచాయతీ డంపింగ్ యార్డ్‌లో యుఎవారి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. దాని కారణంగా అక్కడనుంచి పాఠశాల వైపు దట్టమైన పోగారవడం జరిగింది. అదే పాఠశాలలో పదవతరగతి పరిక్షలు రాస్తున్న విద్యార్థులు ఇబ్బంది పడుతున్న విషయాన్ని అక్కడ ఇన్విజిలేటర్‌గా ఉన్న ఉపాధ్యాయుడు ఉమామహేశ్వరరావు గమనించారు. వెంటనే డంపింగ్ యార్డ్‌లో ఉన్న కైలసభూమి నిర్వహకుల్లో ఒకరైన దేవిరెడ్డి సురేష్ రెడ్డి వెంటనే ఎస్ఐ రంఘనాథ్ గౌడ్‌తో కలసి ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. కొన్ని నిమిషాల వ్యవధిలోనే ఫైర్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్న విషయం తెలిసిన వెంటనే స్పందించిన వారిని పలువురు అభినందించారు.

పలుచోట్ల ఇళ్లల్లో చోరీలు

- విలువైన సామగ్రి, ఆభరణాలు దోచుకెళ్లిన దుండగులు

ప్రజాశక్తి-వరికుంటపాడు

పలుచోట్ల ఇళ్లల్లో చోరీలు జరిగిన ఘటన శనివారం చోటుచేసుకుంది. పట్టపగలు జాతీయ రహదారి వెంట ఉన్న ఇళ్లల్లోకి చొరబడి దుండగలు చోరీకి పాల్పడిన ఘటన శనివారం చోటుచేసుకుంది. వివరాల మేరకు.. వరికుంటపాడు మండలం వేంపాడు సమీపంలోని జాతీయ రహదారి పక్కనే ఉన్న బోగ్యం నాగభూషణం ఇంట్లో ఎవరూ లేని సమయంలో మధ్యాహ్న సమయం ఎవరూ లేనిది చూసి దుండగలో గేటు తాళం పగలకొట్టి లోపలకి ప్రవేశించారు. లోపల ఉన్న రెండు బీరువాలను తాళాలు పగల కొట్టి అందులో ఉన్న సామగ్రిని చిందరవందరగా కింద పడేశారు. పదివేల నగదుతో పాటు పది తులాల వెండి ఆభరణాలను దోచుకెళ్ళారు. అదేవిధంగా మండల కేంద్రమైన దుత్తలూరులో వెంకయ్య స్వామి గుడి ఎదురుగా చింతనబోయిన నరేంద్ర ఇంట్లో ఇలాగే దోపిడీకి పాల్పడ్డారు దుండగలు. రెండు మధ్యాహ్న సమయంలో జరగడంతో ఈ రెండు కూడా ఒకరే చేయొచ్చు అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పట్టపగలు దోపిడీకి

దుస్తులను చెల్లాచెదురుగా పడేసిన దుండగులు

పాల్పడడంతో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. బాధితులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి జరిగిన తీరును పరిశీలించి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజాశక్తి-కోవూరు : ఇంట్లో చిడిగా వుంటే ఎఎస్‌పేట దర్గాకు వెళ్లి వచ్చేసరికి గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోకి ప్రవేశించి చోరీకి పాల్పడిన సంఘటన కోవూరు మండల కేంద్రంలోని చెర్లోసంఘంలో చోటుచేసుకోంది. భాధితుల కథనం మేరకు.. చెర్లోసంఘంకు చెందిన షేక్ షాకీర తన భర్త పిల్లలతో కలసి గత నెల 25 తేదీన ఎఎస్ పేట దర్గాకు వెళ్లారు. అక్కడ నిద్రలు చేసిన అనంతరం 19 తేదిన ఇంటికి తిరిగిరావడం జరిగింది. ఇంటికి బిగించి ఉన్న సేఫ్టీ గ్రిల్ తలుపులు సైతం తొలగించి ఇంట్లో ఉన్న టీవీ, ఎసి, డ్రస్సింగ్ టేబుల్, డబుల్ కాట్మంచం, సైకిల్‌ను అపహరించుకొని వెళ్లినట్లు గుర్తించారు. రెండు రోజులుగా చుట్టుపక్కలవారిని విచారించగా ఎటువంటి సమాచారం దొరకలేదు. ఈ మేరకు శనివారం కోవూరు పోలీసులుకు పిర్యాదు చేశారు. షాకీర పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు ఎస్ఐ రంఘనాథ్ గౌడ్ తెలిపారు.

వినియోగదారులపై అదనపు భారాలు

వీక్షణం

ప్రజాశక్తి-నెల్లూరు

ట్రూ అప్ ఛార్జీలు, సర్‌ఛార్జీలు ఇలా రకరకాల పేర్లతో వైసిపి ప్రభుత్వం ప్రజలపై ఆర్థిక భారాలు మోపుతుందని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇటువంటి ఛార్జీలను వసూలు చేయమని, ప్రీ పెయిడ్ స్మార్టు మీటర్లు ఏర్పాటు చేస్తే పగలగొట్టాలంటూ ప్రజలకు సలహాలు, సూచనలు చేసి అధికారంలోకి వచ్చిన ఏడాది కూడా కాకుండానే కూటమి ప్రభుత్వం గత ప్రభుత్వ విధానాలను అవలంభిస్తూ విద్యుత్తు ఛార్జీల పేరుతో ప్రజలపై ఆర్థిక భారాలు మోపుతుంది. కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపట్ల వామపక్షపార్టీలు వ్యతిరేకిస్తున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు ఎన్నికల సమయంలో చేసిన హామీలు 'సూపర్ సిక్స్' పథకాలు మహిళలకు ఉచిత బస్సు విద్యాదీవెన, నిరుద్యోగ భృతి, డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల వంటివి అమలుకు నోచుకోకపోవడంతో సిపిఎం రాష్ట్ర కమిటీ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా చైతన్య యాత్రలకు చేపట్టాలని పిలుపునిచ్చింది. ఈ పిలుపులో భాగంగా నగర, రూరల్ నియోజకవర్గాల పరిధిలో ఆయా శాఖల ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్రలు చేపట్టిన సమయంలో కూటమి ప్రభుత్వ పాలన తీరుపై ప్రజలు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేశారు. అంతే కాకుండా విద్యుత్తు బిల్లుల్లో రకరకాల పేర్లతో, గతేడాది విద్యుత్తు వినియోగంపై ప్రజలు చెల్లించిన బిల్లులు సరిపోవని, ప్రభుత్వం పై భారాలు పడ్డాయని వాటిని తిరిగిచెల్లించాలంటూ అధనంగా ఛార్జీలు విధిస్తూ అదనపు భారాలు మోపడం సరికాదంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ వ్యవస్థ పూర్తి కాకపోవడం కారణంగా దోమలు స్వైరవిహారం చేస్తున్నాయని, దోమ కాటుకు గురికావడం వల్ల ప్రజలు జ్వరాలతో వైద్య చికిత్సల నిమిత్తం ఆసుపత్రులకు క్యూకడుతున్నారు. డివిజన్ల పరిధిలోని చిన్నపాటి సమస్యలకు సైతం పరిష్కారం లభించకపోవడంతో సచివాలయాల ఎదుట ప్రజలు నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారు. నగర పాలక సంస్థ వారు ఎటువంటి ముందస్తు నోటీసులు అందజేయకుండా ఇంటి పన్నులు, నీటి పన్నులు ఇష్టానుసారంగా పెంచి తక్షణమే చెల్లించాలని, ఇంటిపన్ను, మంచినీటి పన్నుల బకాయిలున్న వారి ఇళ్లకు విద్యుత్తు సరఫరా నిలిపివేయాలని, ప్రభుత్వ స్థలాలుగా పేర్కొంటూ నోటీసు బోర్డులు ఏర్పాటు చేస్తామంటూ బెదిరింపు చర్యలకు పాల్పడటపట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పన్నులు వసూలు చేయడంలో చూపిస్తున్న ఉత్సాహం ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో చూపించడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

మహిళలకు రక్షణ కవచం 'శక్తి యాప్'

ప్రజాశక్తి-కోవూరు

మహిళల రక్షణ కవచం శక్తి యాప్ అని, ప్రతిఒక్క మహిళ, గృహిణులు, విద్యార్థినులు, బాలికలు మొబైల్లో శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని ఆపద సమయంలో పోలీస్ వారి తక్షణపు సహాయం పొందాలని నెల్లూరు మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్‌పి సిహెచ్ రామారావు తెలిపారు. కోవూరు మండలం పడుగుపాడులోని సుమ కాలేజ్ ఆఫ్ నర్సింగ్‌లో ఎస్‌పి జి.కృష్ణకాంత్ ఆదేశాల మేరకు విద్యార్థినులకు శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మొబైల్లో శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకునే విధానం, దాని ఉపయోగాలు, బాల్య వివాహాలు, బాల కార్మిక, వెట్టిచాకిరీ వ్యవస్థలు, మానవ అక్రమ రవాణా, పోక్సో యాక్ట్, మాదకద్రవ్యాల నిషేధం, డయల్ 100, 112, 1098, 1930 తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డి వెంకటేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ వినోదిని, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఎఎస్ఐ వై.శ్రీహరి, సిబ్బంది కె.ప్రసాద్, టివిఎస్. రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

Change of Name & DOB

I, BETHALA SALOMAN (Old Name) & My DOB: 05/10/1994 (Wrong), Resident at Lakshmipuram Colony, Basavapalem, Kodavaluru Mandal, SPSR Nellore Dt, AP. here by declare that I have changed my name & Correct DOB as **SHAIK SULAIMAAN** (New Name) DOB : 05/10/1995 (Correct), S/o BABU